# గ్రామ దేవతల దీవెనలతో రాష్ట్రం అభివృద్ధి



జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు

- ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి
- జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి
- దుర్గామాతకు ప్రత్యేక పూజలు

లింగాలఘనపురం, అక్టోబర్ 22 : గ్రామ దేవతల దీవెనలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారికి ఆయన ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు జడ్పీటీసీని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు గొప్పవన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఉత్సవ కమిటీకి రూ. 5వేల విరాళం అందించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ మల్ల శ్రీశైలం, బీఆర్‌ఎస్ నాయకులు కేమిడి యాదగిరి, గవ్వల మల్లేశం, కస్తూరి కౌశిక్, ఏదునూరి వీరన్న, కేమిడి కవితా వెంకటేశ్, బోయిని రాజు, మోటె వీరస్వామి, లింగాల వెంకటేశ్, నల్ల రాహుల్, బోయిని యాకన్న, కృష్ణ, శ్రీనివాస్, రమేశ్, కొత్త కొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తున్న కేసీఆర్

ప్రజలకు దసరా శుభాకాంక్షలు • ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరి



ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్న కడియం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 22: సీఎం కేసీఆర్ అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆయన నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ'తో కడియం శ్రీహరి ఫోన్‌లో మాట్లాడారు. దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. దసరా వద్ద, రహదారులపై జాగ్రత్తగా ఉండాలని, యువత వాహనాలను జాగ్రత్తగా నడుపాలని సూచించారు. ఎన్నికల కోడ్ నిబంధనలను పాటిస్తూ, సంబురాలు జరుపుకోవాలని, వచ్చే దసరాను బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పాలనలో మరింత ఉత్సాహంగా జరుపుకుంటామన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

## రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం

జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

చిల్పూరు, అక్టోబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తుందని జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజవరంలో గ్రామస్థాయి మినీ ఆర్పీఎల్ (రాజవరం ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ ఆటల పోటీలకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రూ. 20 వేలు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి రూ.15 వేలు అందజేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు ఇల్లందుల సుదర్శన్, మాజీ సర్పంచ్ బత్తుల సూర్యనారాయణ, బీసీ మండల సెల్ నాయకుడు రంగు రవి, బీఆర్‌ఎస్ నాయకులు డైవర్ కొమురయ్య, ఎడ్ల మల్లయ్య, ఎడ్ల కరుణాకర్, శ్రీనివాస్, మోట్టం జపయ్య, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల రాజేశ్, ఎడ్ల ప్రశాంత్, ఎడ్ల రాకేశ్, గంగారపు విష్ణు, ఎడ్ల కిరణ్‌కుమార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల శ్రమదానం



చెట్లను తొలగిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల, అక్టోబర్ 22: మండలంలోని కోలుకొండ హైలెవల్ వంతెన మలుపు వద్ద కంప చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాల కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం శ్రమదానం చేశారు. బీఆర్‌ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బాష్యంపల్లి సతీశ్ ఆధ్వర్యంలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బొట్టు అరవింద్, ప్రశాంత్ గుప్తా, గుండెకారి వినీత్, యాకస్వామి, బొట్టు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల వద్ద అన్నదానం

బచ్చన్నపేట, అక్టోబర్ 22 : మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద ఆదివారం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఆలీంపూర్‌లోని ముదిరాజ్ వాడలో అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సంపత్, జంపయ్య, శ్రీకాంత్, బాలరాజు, నాగరాజు, అనిల్‌కుమార్, రాకేశ్‌రెడ్డి, దశమంత్‌రెడ్డి, శ్రీను, కనకరెడ్డి, శ్రీకాంత్, రాజు, బాలయ్య, ఉపేందర్, నర్సింహులు పాల్గొన్నారు.



అలీంపూర్‌లో అన్నదానంలో పాల్గొన్న సర్పంచ్ బాల్‌రెడ్డి





స్టేషన్ ఘన్‌పూర్ : పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## ప్రతి ఒక్కరూ యూనిఫాం లేని పోలీసే..

ఏసీపీ శ్రీనివాస్‌రావు

పోలీస్ అమరులకు ఘననివాళి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 22 : దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ యూనిఫాం లేని పోలీసేనని ఏసీపీ శ్రీనివాస్‌రావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శివునిపల్లి వ్యవసాయ మార్కెట్ నుంచి బస్టాండ్ వరకు పోలీసు కవాతు నిర్వహించారు. వారిపై స్థానికులు పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎంతో మంది పోలీసులు ప్రజల ప్రాణాలను కాపాడడంలో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారన్నారు. పోలీసు అమరులు కుటుంబాలకు భరోసా ఇవ్వడం మనందరి బాధ్యత అని అన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకోవాలని, వారి స్ఫూర్తితో దేశ రక్షణలో యువత ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సీఐలు సట్ల రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ, వినయ్‌కుమార్, రఘుపతి, ప్రవీణ్, బీఎస్‌ఎఫ్, సివిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చిన్నపెండ్యాలలో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాలలో ఆదివారం ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసుల ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు రానున్న ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఆటంకం లేకుండా ప్రజలు ఓటెయ్యాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, సట్ల రాజు, ఎస్సైలు, ఏఎస్సైలు, పీసీలు, బీఎస్‌ఎఫ్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి

## 'పల్లా' గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బచ్చన్నపేట, అక్టోబర్ 22 : జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి పిలుపు ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద తమ్మడపల్లి బీఆర్‌ఎస్ నాయకులతో ఆయన మాట్లాడారు. జనగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పల్లాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేత ముక్కెర తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మట్టి బాలరాజు, మట్టి రాజు, జేరిపోతుల మధు, దొమ్మాట మల్లేశ్, ఆకుల శ్రీనివాస్, దాసరి సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

జనగామ రూరల్, అక్టోబర్22: మండలంలోని చౌడారం, పెద్దపహాడ్, శామీర్‌పేట గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాటిక పాపయ్య, పోలోజు రాములు, వక్కల సిద్ధమ్మ కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు వారికి ఆర్థికసాయం అందజేశారు. పార్టీ పరంగా వారి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కళింగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, సర్పంచులు కొత్త దీపక్‌రెడ్డి, ముక్క రాజయ్య, మాజీ సర్పంచ్ సతేంద్ర కొమురయ్య, యాదయ్య, నాయకులు గుండ్లపల్లి రవి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# కడియం శ్రీహరికి దళితుల మద్దతు

బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు వెంకటస్వామి

చిల్పూరు, అక్టోబర్ 22 : మండలంలోని 17 గ్రామాల దళితుల మద్దతు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఉందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు గడ్డమీది వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, నియోజకవర్గ కన్వీనర్ కనకం రమేశ్‌బాబు మాట్లాడారు. మండలంలోని 17 గ్రామాలకు చెందిన దళిత సంఘాల నాయకులు మంగళవారం సమావేశమై కడియం శ్రీహరికి పూర్తి మద్దతు ప్రకటించినట్టు తెలిపారు. చిల్పూరులో దళితులతో మద్దతు సభ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో గడపగడపకూ తీసుకెళ్తామన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా మ్యానిఫెస్టోను విడుదల చేశారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కడియం శ్రీహరికే సాధ్యమవుతుందన్నారు. అందుకే కారు గుర్తుకే ఓటు వేసి శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో చాడ కుమార్, మంతెన రాజు, తాటికాయల బాబు, మంద రమేశ్, సైదులు, జీడి ఆనందం, ఇల్లందుల వెంకటస్వామి, ఎడ్ల మహిపాల్, దార అనిల్, కే రజనీకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ దళిత నాయకులు